క్లుప్తంగా

గుడుంబా స్థావరాలపై దాడులు



దాడులు నిర్వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

రాయికల్: రాయికల్ మండలం శివనాయక్‌తండా, అల్యానాయక్‌తండా, లాల్యానాయక్‌తండా, రాజనగర్ తండా, గాంధీతండాల్లో గురువారం జిల్లా ఎక్సైజ్ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 200లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 8 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ అధికారులు రాజమౌళి, వినోద్‌రాథోడ్, నరేందర్, లక్ష్మణ్, మేఘమాల, రాయికల్ ఎస్సై అశోక్ పాల్గొన్నారు.

పైడిమడుగులో ఇసుక రీచ్ పాయింట్

కోరుట్ల: పైడిమడుగులో ఇసుక రీచ్ పాయింట్ గుర్తించామని తహసీల్దార్ కిషన్ గురువారం తెలిపారు. ఇసుక రీచ్ నుంచి ఇసుకను తీసుకెళ్లే ట్రాక్టర్ యజమానులు మన ఇసుక వాహనం యాప్ ద్వారా అనుమతి తీసుకోవాలన్నారు. ట్రాక్టర్ యజమానులు తమ ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పత్రాలు, రూ.10వేలు తీసుకొని మీసేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పరీక్షల వేళ ఆందోళన వద్దు



విద్యార్థులతో మాట్లాడుతున్న వైద్యాధికారి సింధూజ

కథలాపూర్: విద్యార్థులు పరీక్షల వేళ ఆందోళనకు గురి కావొద్దని, ప్రణాళిక ప్రకారం చదువుకోవాలని కథలాపూర్ వైద్యాధికారి సింధూజ సూచించారు. గురువారం సిరికొండ జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, ఒత్తిడి, ఆత్మహత్య అనే ఆలోచనను దూరం చేయడం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ శ్రీధర్, వైద్య సిబ్బంది మమత, మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి సరికాదు

కథలాపూర్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై ఫిరాయింపు ఎమ్మెల్యే గాంధీ, ఆయన అనుచరులు దాడులు చేయడం దారుణమని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి లోక బాపురెడ్డి అన్నారు. గురువారం కథలాపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేళ్లు తెలంగాణ రాష్ట్రం ప్రశాంతంగా ఉందని, 9 నెలల కాంగ్రెస్ పాలనలో దాడులు పెరిగిపోయాయని మండిపడ్డారు. మాజీ జెడ్పీటీసీ నాగం భూమయ్య, బీఆర్ఎస్ నాయకులు నాగేశ్వర్‌రావు, కొండ ఆంజనేయులు పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడం సరికాదని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో ఎమ్మెల్యేలకే రక్షణ లేకుంటే సామాన్య ప్రజలకు ప్రభుత్వం ఎలా రక్షణ కల్పిస్తుందన్నారు.

నియామక పత్రాలు అందజేత



ఎంపిక పత్రాన్ని అందజేస్తున్న తహసీల్దార్

ఇబ్రహీంపట్నం: ఎర్దండి, వేములకుర్తి గ్రామాలకు కొత్తగా మీసేవ కేంద్రాలు మంజూరయ్యాయి. మీసేవ కేంద్రాల కోసం 34 మంది దరఖాస్తు చేసుకోగా.. గత నెల జగిత్యాలలో పరీక్షలు నిర్వహించారు. వేములకుర్తి మీసేవ కేంద్రం కోట రామనుజం, ఎర్దండి మీసేవ కేంద్రం బోడ కుల్‌దీప్‌కు వచ్చినట్లు తహసీల్దార్ ప్రసాద్ గురువారం తెలిపారు. ఎంపికయిన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, ఆర్ఐ గంగాధర్ పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మృతిపై సంతాపం

కోరుట్ల: సీసీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతిపై సీపీఐ, సీపీఎం, పలు పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. దేశంలో కార్మికులు, పేదల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి మృతి దేశ కార్మిక లోకానికి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. సుతారి రాములు, తిరుపతి నాయక్, చెన్నా విశ్వనాథం, మోహన్‌రావుపేట మాజీ సర్పంచ్ సరికెల్ల మల్లారెడ్డి తదితరులున్నారు.

మల్లాపూర్: సీతారాం ఏచూరి మరణం భారత వామపక్ష ఉద్యమానికి, సీపీఎంకు తీరని లోటని మెట్‌పల్లి బార్ అసోసియేషన్ కల్చరర్ మాజీ ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్ అన్నారు. గురువారం రత్నాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

వానాకాలం.. భయంభయం

- మూసుకుపోయిన తూము
- నీరు ఎక్కువైతే కట్టకు గండి కొట్టాల్సిందే..
- కట్ట కింద ఆవాసాలు
- చెరువు అభివృద్ధి చేస్తేనే మేలు



బుగ్గారం గ్రామ శివారులోని ఊర చెరువు

బుగ్గారం: మండల కేంద్రంలోని పడమటి వాడ ప్రజలకు వానాకాలం వస్తోందంటే ఆందోళన తప్పడం లేదు. తమ ఆవాసాలకు పైభాగాన గల చెరువు కట్ట మీది నుంచి నీరు ప్రవహిస్తూ తమకు ఎలాంటి ఇబ్బందులు వస్తాయోనని పడమటి వాడ ప్రజలు అనేక మంది ప్రతీ ఏటా ఆందోళన చెందడం పరిపాటిగా మారింది. చెరువు కింద గల ఆయకట్టు క్రమంగా తగ్గిపోవడంతో చెరువు అభివృద్ధిపై అధికారులకు పట్టింపు కరువైంది. చెరువుకున్న తూము పూర్తిగా మూసుకుపోవడంతో ప్రతీ సంవత్సరం వర్షాలు బాగా కురిసి చెరువు నిండిపోయినప్పుడు స్థానికులు భయానికి గురవుతున్నారు.

ఏళ్లు గడుస్తున్నా..

పడమటి వాడలో ఉన్న ఊర చెరువు అభివృద్ధి కోసం, తూము మరమ్మతుల కోసం గతంలోనే నీటిపారుదల శాఖ అధికారులు అనేకసార్లు ప్రతిపాదనలు పంపించారు. అయినా చర్యలు శూన్యం. స్థానిక ప్రజలు సైతం అనేక సందర్భాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులకు మొర పెట్టుకున్నారు. చెరువు కట్ట పైనుంచే ఊర్లోకి రహదారి సైతం ఉండడంతో కట్టను ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేస్తే ఎంతో బాగుంటుందని స్థానికుల అభిప్రాయం.

భూగర్భ జలాల పెంపు..

ప్రస్తుతం చెరువు కింద పెద్దగా ఆయకట్టు లేనప్పటికీ.. చెరువులో నీరు నిల్వ ఉండడంతో భూగర్భ జలాలు పెరిగి గ్రామంలోని బావులు, బోర్లలో నీరు పుష్కలంగా అందుబాటులో ఉంటోంది. కానీ వర్షాలు బాగా కురిసి కట్టపై నుంచి నీరు ప్రవహించే సమయంలో గ్రామస్తులు భయంతో కట్టకు గండి కొడుతున్నారు. దీంతో చెరువులోని నీరంతా వృథాగా పోతోంది. దీంతో ఎండాకాలం సమయంలో ఈ ప్రాంతంలోని బావుల్లో నీటి లభ్యత కరువవుతోంది. ప్రస్తుతం నీటి సంరక్షణకు ప్రభుత్వం పలు పథకాల ద్వారా ఎంతో ఖర్చు చేస్తోంది. ఈ క్రమంలో ఇలాంటి చెరువులను అభివృద్ధి చేయడం ద్వారా భూగర్భ జలాల పెంపుతోపాటు పశువులకు తాగు నీరు అందుబాటులో ఉంటుందని ప్రజలంటున్నారు. చెరువులో నీరు అందుబాటులో ఉండడంతో చేపల పెంపకందార్లకు ఉపాధి సైతం లభిస్తోందని, దీంతో వారు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సైతం అవకాశాలుంటాయని స్థానికులు పేర్కొంటున్నారు.

ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేయాలి



గ్రామంలోని ఊర చెరువుకు తూము లేక చెరువు నిండిన సందర్భాల్లో గండి కొట్టడంతో నీరంతా వృథా అవుతోంది. చెరువు కట్టను అభివృద్ధి చేసి ట్యాంక్‌బండ్‌గా మార్చాలి. చెరువులో నీరు ఉండేలా చేస్తే గ్రామస్తులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.

– పొలంపెల్లి లింగన్న, బుగ్గారం

ప్రతిపాదనలు పంపించాం

చెరువుకు సంబంధించిన తూము చెడిపోయి చాలాకాలమవుతోంది. దీని మరమ్మతుల కోసం గతంలోనే ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కాగానే తూము ఏర్పాటు చేస్తాం.

– హరీశ్, ఏఈఈ



పెగడపల్లి: మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా ఉంటున్నాయి. గత ప్రభుత్వం పలు క్రీడలకు సంబంధించిన ఆట సామగ్రి పంపిణీ చేసింది. సామగ్రి క్రీడాకారుల చేతికి చేరకుండానే మాయమైనట్లు క్రీడాకారులు ఆరోపిస్తున్నారు. గ్రామీణ క్రీడాకారులు క్రీడల్లో రాణించేందుకు ఏర్పాటు చేసిన ప్రాంగణాలు వసతుల్లేక క్రీడాకారులు అటువైపు వెళ్లడం లేదు. అధికారులు స్పందించి క్రీడా మైదానంలో క్రీడలకు కావాల్సిన సామగ్రితోపాటు శిక్షకుడిని నియమిస్తే బాగుంటుందని క్రీడాకారులు పేర్కొంటున్నారు.

ఈ సమస్యపై సంప్రదించాల్సిన అధికారి
మహేందర్, ఎంపీవో, సెల్ నం.: 9440064068

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639, 94400 61630, 9705346643



కుడుకలతో తయారు చేసిన గణనాథుడు



ఐస్ గణపతి



22 ఫీట్ల భారీ వినాయకుడు

కోరుట్లలో ఆకట్టుకుంటున్న గణనాథులు

పట్టణంలో వివిధ రూపాల్లో గణనాథుడు ఆకట్టుకుంటున్నాడు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని బిలాల్‌పూరలో కుడుకల గణేశ్, నవతరం యూత్ ఆధ్వర్యంలో ఐస్ వినాయకుడు, అడ్డాబాయ్స్ 22 ఫీట్ల గజానన విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. – కోరుట్ల



108 నైవేద్యాలు

జగిత్యాలటౌన్: గణేశ్ నవరాత్రులను పురస్కరించుకొని గురువారం జగిత్యాల ధరూర్ క్యాంపు కోదండ రామాలయంలో భక్తులు 108 నైవేద్యాలు సమర్పించారు. స్థానిక కౌన్సిలర్ ఒద్ది శ్రీలత, టి.భారతి తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

పాఠ్యాంశాల్లో చేర్చాలి



పెగడపల్లి: ఐలమ్మ పోరాట జీవితం భావితరాలకు స్ఫూర్తి. ఐలమ్మ చేసిన పోరాటాన్ని ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం గుర్తించడం సంతోషకరమైన విషయం. హైదరాబాద్ కోఠిలోని మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టేందుకు ప్రభుత్వం నిర్ణయించడం అభినందనీయం. ఐలమ్మ పోరాట జీవితం విద్యార్థులకు తెలిసేలా పాఠ్యాంశాల్లో చేర్చాలి. భూమి, భుక్తి, బానిసత్వంపై వీరనారి చాకలి ఐలమ్మ సాయుధ పోరాటం చేసి.. నిజాం నవాబు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచింది.

– మద్రిపల్లి సత్యం, న్యాయవాది, నంచర్ల



రాయికల్: పాల్గొన్న చిన్నారులు, ఉపాధ్యాయులు



మొగిలిపేట పెద్ద చెరువులో వినాయక నిమజ్జనానికి వెళ్తున్న చైతన్య పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు

వినాయక నిమజ్జనం

రాయికల్: ఆలూరు ప్రాథమిక పాఠశాల ఆవరణలో గణనాథుడికి గురువారం విద్యార్థులు, గ్రామ నాయకులు భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. ఓ పిల్లగా వెంకటి ఫేమ్ రౌడీహరీశ్, మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, ఉపాధ్యాయులు సతీశ్, సాయికృష్ణ, కవిత, శృతి, గౌతమి, నల్లాల శేఖర్, సంజీవ్ పాల్గొన్నారు.

మల్లాపూర్: పాతదాంరాజుపల్లి, మొగిలిపేట గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విఘ్నేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేసి గురువారం నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు వినాయకుడిని ఎత్తుకొని చెరువు వద్దకు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.

నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

రాయికల్: పట్టణంలో ఈనెల 16న వినాయక నిమజ్జనం సందర్భంగా మైతాపూర్ రోడ్డులోని వాగు వద్ద జేసీబీతో చేపడుతున్న పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు పరిశీలించారు.

మెట్‌పల్లి: పట్టణంలోని వట్టి వాగు వద్ద వినాయక నిమజ్జనానికి సంబంధించిన పనులను గురువారం ప్రారంభించారు. కమిషనర్ మోహన్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

కథలాపూర్: గ్రామాల్లోని ప్రజలు వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై నవీన్‌కుమార్ కోరారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో వినాయక మండపాలను సందర్శించి పూజలు చేశారు.

గణేశ్ మండపం వద్ద అన్నదానం

మల్లాపూర్: వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో గణేశ్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, బీజేపీ జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు బదినపెల్లి ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి: పొరుమల్ల గ్రామంలోని యువ యూత్ సభ్యులు నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. కోరుట్ల, ఇతర ప్రాంతాల్లోని నిరుపేదలకు భోజనం, తాగునీరు అందించారు.

విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జగిత్యాల: ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఎస్ఎంఈ డైరెక్టర్ దశరథ్ అన్నారు. గురువారం పట్టణంలోని పురాణిపేటలో రజకులు, ఇతర చేతి వృత్తుల వారికి పథకంపై అవగాహన కల్పించారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యాదగిరి, జిల్లా వెనకబడిన తరగతుల అధికారి సాయిబాబా, రజక సంఘం నాయకులు రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

జగిత్యాలరూరల్: గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. గురువారం వంజరిపల్లి గ్రామంలో యాదవ సంఘం భవనంలో బోరుబావి మోటారు ఏర్పాటుకు భూమిపూజ చేశారు. ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా అమలు చేస్తోందని, రైతులు అధైర్యపడొద్దని, ప్రతిపక్షాల అసత్య ప్రచారాలు నమ్మొద్దన్నారు. మాజీ సర్పంచ్ సరోజన, మాజీ ఎంపీటీసీ కుడుకల లక్ష్మణ్, రవి, నాయకులు మల్లారెడ్డి, హరీశ్, కొమురయ్య, మల్లయ్య, తిరుపతి, రాజం, మల్లేశ్, గంగారాం, రాములు పాల్గొన్నారు.



వంజరిపల్లిలో భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

మెట్‌పల్లిరూరల్: విద్యార్థులు క్రీడల్లో రాణించాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. వెల్లుల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎస్‌జీఎఫ్ మండలస్థాయి క్రీడాపోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. విద్యార్థులతో కాసేపు కబడ్డీ ఆడారు. మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, మురళీధర్‌రెడ్డి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు వరం లాంటివని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. కల్యాణలక్ష్మి చెక్కులను గురువారం ఆయా గ్రామాలకు వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. మాజీ ఎంపీటీసీ గంగాధర్, నాయకులు దారిశెట్టి రాజేశ్, కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, బండి భూమయ్య, పిడుగు సందయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కబడ్డీ ఆడుతున్న ఎమ్మెల్యే సంజయ్

అయిలాపూర్ గ్రామంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాలకు ఎంపీ నిధులు ఎమ్మెల్యే మంజూరు చేయించారు. బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు డి.దామోదర్‌రావు ఎంపీ నిధులు రూ.7లక్షలు సరస్వతీ శిశుమందిర్‌కు మంజూరు చేయగా.. ప్రొసీడింగ్ పత్రాలను పాఠశాల యాజమాన్యానికి గురువారం అందించారు.

విప్‌కు సన్మానం



వెల్గటూర్: ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్‌ను ఎల్లంపల్లి ముంపు గ్రామం చెగ్యాం భూనిర్వాసితులు గురువారం ఘనంగా సన్మానించారు. పదేళ్లుగా ఎదురుచూస్తున్న 126 భూనిర్వాసితుల కుటుంబాలకు రూ.18కోట్ల పరిహారం నిధులు విడుదల చేయడంపై కృతజ్ఞతలు తెలుపుతూ విప్‌ను శాలువాతో సన్మానించారు. మాజీ ఎంపీటీసీ రంగు తిరుపతి, నాయకులు దూడ రవి, రామగిరి నందయ్య, ఐట్ల రవి, అనుమాండ్ల శ్రీను, రామగిరి లక్ష్మణ్, కుమ్మరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ స్టేషన్లు పరిశీలన



మల్యాల: నూకపల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను గురువారం జిల్లా ఇన్‌చార్జి పీడీ రఘువరన్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, గ్రామంలోని వార్డులకనుగుణంగా గదులున్నాయా, నీటి వసతులు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగులు వెళ్లేందుకు ర్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. ఎంపీవో ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి రాధ, ఒలపు గంగామల్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● ఘనంగా పోషణ మాసోత్సవాలు

ధర్మపురి: నేరెల్ల సెక్టార్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషణ మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సూపర్‌వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో ఈనెల 1 నుంచి 30 వరకు పోషణ మాస కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, అంగన్‌వాడీ టీచర్ తదితరులున్నారు.

కోరుట్ల: పట్టణంలోని భీమునిదుబ్బలో మూడు అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలు, తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు.

మేడిపల్లి: మండల కేంద్రంలో సీడీపీవో మమత ఆధ్వర్యంలో నిర్వహించారు. గర్భిణులకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఎంపీవో నీరజ, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

● స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో ప్రతిభ

కోరుట్ల: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి క్రీడల్లో కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఖోఖో, అథ్లెటిక్స్, రన్నింగ్ పోటీల్లో ప్రతిభ చాటినట్లు కరస్పాండెంట్ వెంకటేశ్ తెలిపారు.

సారంగాపూర్: బీర్‌పూర్ మండలంలో మూడు రోజులపాటు జరిగిన మండలస్థాయి పాఠశాల క్రీడలు గురువారం ముగిశాయి. అండర్–14, 17 వివిధ క్రీడావిభాగాల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

జగిత్యాలరూరల్: క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని ఎంఈవో గాయత్రి అన్నారు. లక్ష్మీపూర్ జిల్లాపరిషత్ పాఠశాలలో గురువారం జగిత్యాల మండలస్థాయి బాలురకు క్రీడా ఎంపిక పోటీలు నిర్వహించారు.

● పెండింగ్ డీఏలను మంజూరు చేయాలి

జగిత్యాల: పెండింగ్ డీఏలను మంజూరు చేయాలని తపస్ జిల్లా అధ్యక్షుడు దేవయ్య అన్నారు. గురువారం పట్టణంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. నాయకులు రాజేంద్రప్రసాద్, రామకృష్ణ, శ్రీనివాస్, రమేశ్, గంగాధర్, మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి: ప్రభుత్వ పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) రాష్ట్ర అసోసియేటెట్ అధ్యక్షుడు ఆయిల్నేని నరేందర్‌రావు డిమాండ్ చేశారు. తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో కార్యక్రమం చేపట్టారు. వొడ్నాల రాజశేఖర్, రొట్టె శ్రీనివాస్, బండి మహేశ్, కాశెట్టి రమేశ్, కాశెట్టి శ్రీనివాస్ తదితరులున్నారు.

● జాబితా విడుదల చేయాలి

ఇబ్రహీంపట్నం: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద శుక్రవారం ఓటర్ ముసాయిదా జాబితాలను విడుదల చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.

పెగడపల్లి: గ్రామాల పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణపై శ్రద్ధ చూపాలని ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీవో మహేందర్‌తో కలిసి పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పీఆర్ ఏఈ శంషేర్‌అలీ, ఏపీవో అనిల్ పాల్గొన్నారు.

● పనుల పరిశీలనకు సోషల్ ఆడిట్ బృందం

జగిత్యాలరూరల్: ఉపాధిహామీ పనుల పరిశీలనకు సోషల్ ఆడిట్ బృందం గ్రామాల్లో పర్యటిస్తుందని ఎంపీడీవో రమాదేవి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సోషల్ ఆడిట్ బృందంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత సంవత్సరం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద చేపట్టిన పనులను సోషల్ ఆడిట్ బృందం స్వయంగా పరిశీలించి పర్యవేక్షిస్తారన్నారు. అంబుడ్స్‌మెన్ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ దేవేందర్‌రెడ్డి, ఎస్సార్పీ సాయిలు, ఏపీవో దయాకర్ పాల్గొన్నారు.

● కళాశాలలో వసతులు కల్పించండి

మల్లాపూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వసతులు కల్పించాలని ప్రిన్సిపాల్ సత్యనారాయణ అధ్యాపకులతో కలిసి కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డికి గురువారం వినతిపత్రం అందించారు.

● స్థాయి మరిచి విమర్శలు తగదు

వెల్గటూర్: ఎమ్మెల్యే, విప్, మంత్రిగా సేవలందించిన కొప్పుల ఈశ్వర్‌పై కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి తన స్థాయి మరిచి విమర్శలు చేయడం తగదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంచందర్‌గౌడ్ అన్నారు.

యునాని వైద్యశిబిరానికి స్పందన

కోరుట్ల: పట్టణంలోని ప్రభుత్వ డాగ్ బంగ్లాలో గురువారం నిర్వహించిన ఉచిత యునాని వైద్యశిబిరానికి స్పందన లభించింది. 152 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వరంగల్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఆయుష్ ఆదేశాలతో వైద్యశిబిరం నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశామని డాక్టర్ సమీన ఖాస్మీ తెలిపారు. ఫార్మసిస్టులు శైలజ, శ్రీనివాస్, సిబ్బంది షేక్ రహమాత్ అలీ, గంగనర్సయ్య, గంగమ్మ, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

పెగడపల్లి: పరిసరాల పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి నరేశ్ ప్రజలకు సూచించారు. బతికపల్లి గ్రామంలో గురువారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ రాకేశ్, సిబ్బంది శోభారాణి, వెంకటరమణ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జగిత్యాల జిల్లా: 9951602934, 9000308905
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
జగిత్యాల: రాజమల్లేశ్ - 9392460005
ధర్మపురి: వెంకటేష్ - 8008019205
కోరుట్ల: సురేశ్ - 7997958210
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899